# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 22 జూన్ 2025



## యోగాను జీవన విధానంగా మార్చుకోవాలి
### -కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి జూన్ 21 ( నినాదం న్యూస్)** యోగాను జీవన విధానంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. శనివారం11 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న ఎం.వి.ఆర్ కాన్సెప్ట్ పాఠశాలలో ఆయుష్ శాఖ, జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ, పతంజలి యోగ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక స్థిరత్వాన్ని సాధించవచ్చని, దీనికి తోడుగా సాత్విక ఆహారం, మంచి అలవాట్లతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. యోగ వల్ల ఆరోగ్యంతో పాటు, పనిపై శ్రద్ధ కలుగుతుందని, జిల్లా యంత్రాంగం తరఫున అధికారులు, సిబ్బందికి యోగా తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరు అల్పాహారం, జ్ఞానం , శారీరక శ్రమతో పాటు, మానసిక ప్రశాంతత అలవాటు చేసుకోవాలని, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పని చేసినట్లయితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని అన్నారు. ప్రతినిత్యం వత్తిడులతో గడిపే ఉద్యోగులకు యోగ తప్పనిసరి అని, దీని ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని అన్నారు .జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగ విన్యాసాలను ప్రదర్శించగా, కొంతమంది చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ యోగా గురువులకు సన్మానం చేసి ప్రశంస పత్రాలను అందజేశారు.ఆర్డీవో అశోక్ రెడ్డి,ఇంచార్జ్ సి ఈ ఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి దివ్య ఔషధం యోగ



**మహాముత్తారం, జూన్ 21(నినాదం న్యూస్):** ఆరోగ్యానికి దివ్య ఔషధం యోగా అని మహాముత్తారం మండలం ములుగుపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోక్ష సాధనలో తొలిమెట్టు అయిన ధ్యానం అంతర దృష్టి లాంటి సాధనకు యోగ పునాద అని అన్నారు. యోగ సాధన చేస్తే నిత్యం ఆరోగ్యంగా ఉంటారని, యోగాబ్యాసం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు. స్వామి వివేకానంద 1893 నాటి సర్వమత సమ్మేళనంలో యోగాను ప్రపంచానికి పరిచయం చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితం వలన చాలా వరకు ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారని, నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చునని ఆయన తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో పాటు బీపీ షుగర్ తలనొప్పి కిడ్నీ వ్యాధులు అధిక బరువు అనేక సమస్యలు అదుపులో ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజు యోగా చేయాలని మానసిక ప్రశాంతత పొందాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకటేష్, విద్యార్థుల చేత యోగాసనాలు చేయించారు. అదేవిధంగా పాఠశాల బయాలజీ ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి యోగ దినోత్సవ ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఏ అనిల్ నాయక్, సకరామ్ నాయక్, కామిడి సతీష్ రెడ్డి, ఎస్ చంద్రకళ, పెనుకుల యాదగిరి, జి సుధాకర్ రెడ్డి, పిఈటి పి వెంకటేష్, ఆశ కార్యకర్త శ్రీలత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో యోగా దినోత్సవ వేడుకలు






**కోదాడ,జూన్ 21(నినాదం న్యూస్):** కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రముఖ యోగ గురువు గురూజీ ప్రతాప్ మహారాజ్ పాల్గొని యోగ ఆవశ్యకతను విద్యార్థులకు విద్యార్థినులకు, విపులంగా వివరించారు .యోగ అంటే జీవితాన్ని మన ఆధీనంలోకి తెచ్చుకోవడం అని, ప్రాచీన భారతీయ విజ్ఞానం మానవాళికి అందించిన అపురూప నవ యోగ అని, దేహాన్ని దేవాలయంగా, జీవుణ్ణి దేవుడిగా,జీవనాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా, అలహాదంగా మలచుకోవడానికి మార్గాన్ని చూపించేది యోగ అన్నారు. అనంతరం కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ,విద్యార్థి నులు యోగ ను దిన చర్య గా పాటించాలని, యోగ తోనే సంపూర్ణ ఆరోగ్య వంతులు గా ఉంటారని అన్నారు. యోగ కార్యక్రమం లో ప్రముఖ బ్రీతింగ్ కోచ్ నిపుణులు గెల్లా. బద్రీనాథ్ పాల్గొని, విద్యార్థినులకు బ్రీతింగ్ మెలుకువ లు నేర్పించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు, ప్రోగ్రాం కన్వీనర్ ఇరుకుళ్ళ చెన్నకేశవరావు,స్వర్ణ భారతి ట్రస్ట్ ఫౌండర్ గాదంశెట్టిశ్రీనివాస్, రాజశేఖర్,విద్యార్థి నులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండా గద్దెకు భూమిపూజ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూన్ 21 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కోసం నూతనంగా గద్దెను నిర్మించడానికి భూపాలపల్లి ఇన్చార్జి రుద్రారపు రామచంద్రం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు మండల కేంద్రంలో జూలై 7న ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని సామాజిక న్యాయం సాధించిన మందకృష్ణ మాదిగ ఆశయాలను నెరవేర్చడానికి మండలంలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కాటారంలో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ చేయాలని ఆయన తెలిపారు. కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాట్లాడుతూ జెండా గద్దె నిర్మాణం కోసం తన వంతుగా సహకారం అందించి అతి త్వరలోనే పూర్తి చేస్తామని, జూలై 7న అన్ని వర్గాల ప్రజలతో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చీపెల్లి చిన్ని సంతోష్, దేవేందర్, మాదాపూర్ మండలాధ్యక్షులు బెల్లంకొండ సురేష్ మాదిగ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు ముందే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలి




**వరంగల్ జూన్ 21 ( నినాదం న్యూస్ ) :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి డిమాండ్ చేశారు. యంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం వరంగల్ ఓంకార్ భవన్ లో ఎగ్గని మల్లికార్జున్ అధ్యక్షతన జరిగింది. తొలుత ఇటీవల అనారోగ్యంతో మరణించిన పార్టీ కేరళ రాష్ట్ర కమిటీ సభ్యులు టి యన్ నారాయణన్ కి, నర్సంపేట పార్టీ డివిజన్ కమిటీ కుక్కల యాకయ్య కి, ప్రపంచంలో యుద్ధ దాడుల్లో మరణించిన ప్రజలకు, ప్రకృతి వైపరీత్యాల వలన మరణించిన వారందరికీ సమావేశం 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా చేస్తున్న జనగణనలో కులగణన ఖచ్చితంగా చేయాలని, దీని వలన దేశంలో సామాజిక, ఆర్థిక, పరిస్థితులు స్పష్టంగా బట్ట బయలు అవుతాయని అందుకే జనగణన ఖచ్చితంగా చేయాలని అన్నారు. దేశంలో మధ్య భారతంను కేంద్రంగా చేసుకుని ఆదివాసీలను తుది ముట్టించెందుకు ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న దాడులను నిలిపివేయాలన్నారు. అటవీ సంపదను కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేసే కుట్రతో మావొయిస్టుల పేరుతో ఆదివాసీలను అడవులను ఖాళీ చేసి టైగర్ జోన్ల పేరుతో ఆదివాసీల చట్టాలు అయిన పీసా చట్టం, 1/70 యాక్ట్, అటవీ హక్కుల చట్టాలను నిర్వీర్యం చేసే హక్కు కేంద్ర ప్రభుత్వంనకు లేకున్నా రాజ్యాంగ ఉల్లంఘనకు కేంద్ర ప్రభుత్వంమే పాల్పడి చట్టాలను నియంతృత్వ%శీ%గా తమ చేతుల్లోకి తీసుకొని ప్రజలపై యుద్ధం చేస్తూ కేంద్ర ప్రభుత్వం దిగ జారుతున్న తీరు బాధాకరం అని అన్నారు. ఇప్పటికైనా నగ్జలిజం లేదా మావొయిస్టు సమస్య కానీ దేశంలో ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ లను తుదముట్టించటం ప్రపంచంలో ఏ శక్తితో సాధ్యం కాదన్నారు. గతంలో 300 లకు పై పార్లమెంటు స్థానాలు గెలిచిన బిజెపి 2024 ఎన్నికల్లో బిజెపి కి 240 స్థానాల్లో గెలుపొందిన తీరు బిజెపి గుత్తాధిపత్యం దెబ్బ తినటం జరిగిందన్నారు. ప్రజాస్వామిక పార్లమెంటరీ ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన బిజెపి, పార్లమెంటు, ప్రజాస్వామిక వ్యవస్థ ను దెబ్బ తీయుటకు పెద్ద కుట్ర చేస్తున్నది అని అదే విధానం బిజెపి ఇంకా కొనసాగిస్తే బస్మాసూర హస్తం అవుతుంది అని హెచ్చరించారు. ఇప్పటికైనా బిజెపి ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలని, మావొయిస్టులతో శాంతి చర్చలు జరుపాలని అందుకోసం, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చుటకు తక్షణమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి శాంతి చర్చల కు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. యంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పౌర హక్కుల పరిరక్షణ ఓంకార్ పాత్ర అనే అంశంపై ఈనెల 27న అన్ని వామపక్ష సామాజిక శక్తులతో కలిపి వరంగల్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, ఈనెల 28న స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల డివిజన్ కేంద్రాల్లో ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కన్న%శీ% వెంకన్న కుసుంబ బాబురావు నాగెల్లి కొమురయ్య వంగల రాగసుధ కనకం సంధ్య నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్ ఐతం నాగేష్ కలకోట్ల యాదగిరి మాలి ప్రభాకర్ అప్పన్నపురి నరసయ్య ఘటికే జమున తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సౌందర్యానికి ప్రగతికి చిరునామాగా యోగా





**జవహర్ నగర్ జూన్ 21 (నినాదం న్యూస్):** మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని ప్రకృతి సౌందర్యానికి ప్రగతికి చిరునామాగా యోగా నిలుస్తుందని ప్రతి ఒక్కరూ యోగా చేయండి ప్రశాంతమైన జీవనాన్ని పొందాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పిలుపునిచ్చారు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ సాయి భవానిల్ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హటయోగ ఆశ్రమ గురువు శంకరాచార్య ఆధ్వర్యంలో శనివారం యోగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి, వజ్రేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ సమాజంలో అశాంతి అస్థిరత పెరుగుతుందని దీనికి విరుగుడుగా యోగాతోనే శాంతి సిద్ధిస్తుందని అన్నారు. ఆధునిక కాలంలో ఉరుకులు పరుగుల జీవనంతో మానవుడు ఆరోగ్యం గురించి పట్టించుకునే తీరికే లేకుండా పోతుందని వయస్సుతో సంబంధం లేకుండా ఆరోగ్య సమస్యలతో అవస్థ పడుతున్నారని ఆహార అలవాట్లతో పాటు ఉద్యోగాలు దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు డబ్బులను అందించడమే కాదు ఆరోగ్యాన్ని అందించాలని తెలిపారు. యోగతోనే క్రమశిక్షణ అల పడుతుందని నేను అనే భావన మనంగా మారుతుందని మనం అనేది మానవత్వాన్ని పెంచుతుందని తెలిపారు. యోగా కేంద్రం ఏర్పాటు త్వరలోనే స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని అన్నారు . యోగ వ్యాయామమే కాకుండా అదొక జీవన విధానానికి మానసిక స్థిరత్వానికి దోహదపడుతుందని వజ్రేష్ యాదవ్ అన్నారు. అనంతరం హఠయోగ ఆశ్రమ విన్యాసకులు ఆవాసాలు వేసి ప్రతి ఒక్కరిని అబ్బురపరిచారు. ఈ ఆవాసాల్లో హఠయోగ సభ్యులు నరసింహ యాదవ్, హరీష్ రెడ్డి, ప్రసాద్ గుప్త, పద్మారావు, మహేష్, సంతోష్ ,శ్రీనివాస్, రమేష్ చారి, నేమిచంద్, తదితరులు పాల్గొని ఆసనాలతో అబ్బురపరిచారు.

## విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి



**కోదాడ,జూన్ 21(నినాదం న్యూస్):** బెస్ట్ అవైలబుల్ స్కీమ్ సంబంధించి పిల్లలకు పుస్తకాలు ఇవ్వకుండా పట్టణంలోని సిటీ సెంట్రల్, సైదయ్య కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం స్కూల్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు గుండెపంగు రమేష్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల ద్వారా నిరుపేద ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు బిఏఎస్ బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం విద్యను ఉచితంగా అందించాలనే దృఢ సంకల్పంతో అన్ని వసతులు కల్పిస్తూ, డ్రా పద్ధతి ద్వారా విద్యార్థులను ఎంపిక చేసిందన్నారు.ఎంపికైన విద్యార్థులను జిల్లాలోని పలు ప్రైవేట్ స్కూల్స్ ద్వారా ఉచితంగా విద్యను అందిస్తుందని దానిలో భాగంగా కోదాడ పట్టణంలోని సిటీ సెంట్రల్ , సైదయ్య కాన్సెప్ట్ స్కూల్ నందు గత మూడు సంవత్సరాలుగా విద్యనబ్యసిస్తున్న విద్యార్థులకు స్కూలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్న ఇప్పటివరకు పుస్తకాలు ఇవ్వకుండా, బస్సులను పంపించకుండా, భోజనాల్ని పెట్టకుండా, హాస్టల్ వసతి కల్పించకుండా అన్ని రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని వారు ఆరోపించారు...దీనిపై స్కూలు యాజమాన్యాన్ని వివరణ కోరగా వారు మీ పిల్లలకు సంబంధించిన గవర్నమెంట్ ద్వారా వచ్చే బిల్లులు ఇంకా రాలేదని అందువల్లనే మీకు చదువు చెప్పటం కుదరదని, పుస్తకాలు ఇవ్వడం కుదరదని, హాస్టల్ వసతి కల్పించడం కుదరదని మొండిగా చెప్పారని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తుపై చెలగాటమాడుతున్న విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థినీ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని, దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ గారికి, షెడ్యూల్ తెగల శాఖ మంత్రి,విద్యాశాఖ మంత్రి ఫిర్యాదు చేస్తామని తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రులతో ఈ నిరసన కార్యక్రమంలో కుక్కల కృష్ణ, ఏపూరి బ్రహ్మం, కలకొండ సైదులు, సోమపంగు బాల సైదులు, కందుకూరి. సురేష్, రాంపంగు. సైదులు, కల్పన, నిర్మల, పెద్ద సంఖ్యలో విద్యార్థులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ధర్నాలో పాల్గొన్నారులి .

## బిఎల్ఓలకు పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలి
### - రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



**నల్లగొండ ప్రతినిధి జూన్ 21 ( నినాదం న్యూస్) :** ఎన్నికలకు సంబంధించి బూత్ స్థాయి అధికారుల విధులు, బాధ్యతలు, కొత్త ఓటర్ల నమోదు, సవరణల కు సంబంధించిన అంశాలపై బి ఎల్ ఓ లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాస్టర్ ట్రైనర్లకు సూచించారు .శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా కు సంబంధించి అలాగే బి ఎల్ ఓ విధులు, బాధ్యతలకు సంబంధించి బి ఎల్ ఓ లను శక్తివంతులుగా తీర్చిదిద్దే విధంగా శిక్షణ ఇవ్వాలని, జూలై 3 నుండి 17 వరకు ఇచ్చే ఈ శిక్షణ కార్యక్రమంలో అన్ని అంశాలను తెలియజేయాలని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రోజు మొత్తం శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఫారం 6,7,8 లను నింపడం పై, అలాగే ఇంటింటి సర్వే ఎలా చేయాలో తెలియజేయాలని చెప్పారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాస్టర్ ట్రైనర్లకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాన్నిఈఆర్ ఓ లునిర్వహించడం జరిగింది .ఈ శిక్షణా కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని తహసిల్దార్లు,ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దారు,ఎలక్షన్ డి టి లు అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు హాజరయ్యారు.

## సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం
### -ఎస్సై సాయి కిషోర్ రెడ్డి



**దమ్మపేట, జూన్ 21(నినాదం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని దమ్మపేట ఎస్సై సాయికిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది, విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల శారీరిక మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని,యోగాలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ క్రమంలోనే నిషేధిత మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మందలపల్లి ప్రధాన సెంటర్ లో మాదకద్రవ్యాల నియంత్రణ వారోత్సవాల్లో భాగంగా గ్రామ ప్రజలకు మాదకద్రవ్యాలపై అవగాహన నిర్వహించి నేటి పరిస్థితులలో యువత మత్తు పానీయాలి, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## రైతుకు మేలు జరిగేలా చూడండి
### -రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి



**ఖమ్మం,జూన్ 21(నినాదం న్యూస్):** మార్కెట్కు వచ్చిన రైతులకు మేలు జరిగేలా వ్యాపారులు, అధికారులు చూడాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ కోరారు. శనివారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరిగిన వ్యాపారులు, రైతు సంఘాలు, అధికారలు సమన్వయ -సమావేశంలో రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి వచ్చిన రైతుల పట్ల సానుకూల ధోరణి అవలంభించాలన్నారు. రైతులు -పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేయడంతో పాటు కాటాలు, ఎగుమతుల విషయంలో సత్వర నిర్ణయం తీసుకోవాలన్నారు. పెట్టుబడులు పెరిగి -రైతులు తీవ్రంగా నష్టపోతున్న సమయంలో గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రయత్నం జరగాలని ఆయన తెలిపారు. మార్కెట్కు సంబంధించి రైతులపై ఎటువంటి భారం పడకుండా చర్యలు తీసుకోవాలని రమేష్ సూచించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, వైస్ ఛైర్మన్ రమేష్, -మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ రైతు సంఘాల నాయకులతో పాటు ఏఐటియుసి నాయకులు గాదె లక్ష్మి నారాయణ, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కృషి చేయాలి
### -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**వెల్గటూర్, జూన్ 21 (నినాదం న్యూస్):** రానున్న స్థానిక ఎన్నికల్లో తెరాస అ బ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ధర్మపురి నియోజక వర్గ కార్యకర్తలకు, నాయకులకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపుని చ్చారు.శనివారం ఉమ్మడి మండలంలోని రాజా రామ్ పల్లి ఎస్ ఆర్ గార్డెన్ లో కొప్పుల ఈశ్వర్ ఆద్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యచరణ పై పలు కీలక అంశాలను పార్టీ నాయకులు,కార్యకర్తలతో చర్చించారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో తెరాస నాయకుల గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రజలు పడుతున్న బాధలను ప్రజల్లోకి చేరవేయాలని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో తెరాస నాయకుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


# యోగతో సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



**చేవెళ్ల జూన్ 21 (నినాదం న్యూస్,):** యోగతో సాధనతో సంపూర్ణ ఆరోగ్యం అని, లక్ష్యసాధన కోసం కావాల్సిన ఏకాగ్రత యోగతోనే సాధ్యమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, యోగ గురువులు చేగూరి భోజిరెడ్డి, బిల్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని చేవెళ్ల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కెపిఆర్ మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ హాజరై స్థానికులతో కలిసి యోగ ఆసనాలు చేశారు. అదేవిధంగా చేవెళ్ల కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని కేజీబీవీ, సాయి చైతన్య, నవచైతన్య, మోడల్ స్కూలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగాసనాలు చేయించారు. విద్యార్థులు చేసిన యోగ ఆసనాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం యోగ గురువులు, హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ... ఆరోగ్యం పట్ల యోగం మన జీవన విధానంలో భాగం కావాలన్నారు. ప్రతిరోజు యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రపంచ దేశాలు యోగ వల్ల కలిగే లాభాలను గుర్తించాయన్నారు. ఒక యోగ దినోత్సవం రోజే కాకుండా ఇకపై దినచర్యలో భాగంగా ప్రతి ఒక్కరు యోగాను అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలు పార్టీల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్కె పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు




**ముల్కనూర్, జూన్ 21 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముల్కనూర్‌లోని ఎస్ఆర్కె పాఠశాలలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాలలో యోగా పట్ల అవగాహన పెంపొందించే కార్యాచరణ చేపట్టారు. పాఠశాల చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, "ప్రతి మనిషి తన దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలి. ఇది శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని" తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ ఆసనాలను ప్రదర్శించి, యోగ యొక్క ప్రాముఖ్యతను చక్కగా వినిపించారు. వారి ప్రదర్శనలు హాజరైనవారిని ఆకట్టుకున్నాయి.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం : కాలే యాదయ్య

**చేవెళ్ల జూన్ 21( నినాదం న్యూస్):** వెనకబడిన బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఒబెదుల కొత్వాల్, శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల పట్టణంలోని కెజీఆర్ గార్డెన్ లో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం రేవంత్ అన్న భరోసా పథకం కింద మైనార్టీ మహిళా సోదరీమణులకు ఉచితంగా 200 మంది లబ్ధిదారులు క్రిస్టియన్ మైనార్టీ 5గురు లబ్ధిదారులకు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ. మొహమ్మద్. ఒబేదుల్లా కోత్వాల్ తో కలిసి కుట్టు మిషన్ల ను చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశానికి మహిళలే ఆదర్శమన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి జనార్దన్ రెడ్డి వ్యవసాయ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి పడాల ప్రభాకర్ షాబాద్ దర్శన్ మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మైనారిటీ సోదరసోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



## యోగాతో మానసిక ఉల్లాసం ఉత్తేజం

### - హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు



**హుజూర్ నగర్, జూన్ 21 ( నినాదం న్యూస్):** ప్రతిరోజు యోగాతో మానసిక ఉల్లాసం ఉత్తేజం కలిగి ఉండవచ్చు అని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని టౌన్ హాల్ నందు సర్కిల్ పరిధిలోని పోలీసులతో యోగా సదస్సును నిర్వహించారు. ప్రజల భద్రతకై నిరంతరం పాటు పడుతున్న పోలీసులు ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు నిత్యం ప్రతి పోలీసు వారి దినచర్యలో కొంత సమయం యోగాను వారి దినచర్యగా పాటిస్తే ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల, గరిడేపల్లి,పాలకీడు మఠంపల్లి, మేళ్లచెరువు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రా మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబేదల్లా కొత్వాల్, ఎమ్మెల్యేను సన్మానించిన ముస్లిం సోదరులు

**చేవెళ్ల జూన్ 21(నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో జరిగిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కార్యక్రమంలో లో భాగంగా మైనార్టీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గారికి ఊరెళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ మొహమ్మద్ జహాంగీర్ గారు కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి మహమ్మద్ ఖదీర్ పాషా తదితరులు సన్మానించారు.





## వికసిత్ భారత్ సంకల్ప సభకు భారీగా తరలి రావాలని


**అల్వాల్, జూన్ 21 (నినాదం న్యూస్) :** వికా సీత్ భారత్ సంకల్ప సభకు భారీగా తరలి రావాలని బిజెపి శ్రేణులు వెంకటాపురం డివిజన్ బిజెపి పాలన మోడీ 11 ఏళ్ల ప్రస్తావన మల్కాజ్గిరి ఎంపీగా ఈటల రాజేందర్ ఏడాది కాలం పూర్తి చేస్తున్న సందర్భంగా ఇంపీరియల్ గార్డెన్ సికింద్రాబాద్లో వికసిత్ భారత్ సంకల్ప సభ ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి జాతీయ రహదారులకు రైల్వే ప్రాజెక్టులకు ప్రజా సమస్యలపై రాజి లేని పోరాటం చేయడం జరిగిందని ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులతో పాల్గొని ఆశీర్వదించాలని ఎంపీ ఈటెల రాజేందర్ కోరడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాణిక్య రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శివ అభిషేక్, పిల్లి సంజయ్ కుమార్, వెంకటనారాయణ ,సంజయ్ కుమార్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు

**అల్వాల్, జూన్ 21 (నినాదం న్యూస్):** వెంకటాపురం డివిజన్ టెలికం కాలనీలో భారతీయ యోగా సంస్థ వాల్మీకి జోన్ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగాi జరుపుకున్నారు. యోగ గురువు బిక్షపతి యోగాసనముల విశిష్టత గురించి తెలియపరిచారు యోగ చేయడం వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని బలము మరియు సమతుల్యతను పెంచడంలో సహాయపడుతుందని ఒత్తిడి ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుందని రక్తపోటును తగ్గించడంలో జీర్ణక్రియను మెరుగుపరు్రతములు యోగ ఆసనాలు సహాయపడతాయని ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రమణారెడ్డి పిల్లి సంజయ్ కుముదా దేవి వీరభద్ర శాస్త్రి మాణిక్య రెడ్డి శ్రీధర్ రెడ్డి మురళి కృష్ణ కంటెస్టెడ్ కార్పొరేటర్ శివాభిషేక్ వెంకటనారాయణ సంజయ్ రాజ్ కుమార్ పాల్గొన్నారు



## నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**చింతపల్లి, జూన్ 21 ( నినాదం న్యూస్):** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శిరసగండ్ల యాదయ్య, స్వప్నల కుమార్తె, కుమారుల కు మండల కేంద్రంలోని శ్రీ సాయి సుమంగళి గార్డెన్ లో శనివారం నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల రఘుమారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, వైస్ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి, గుండ్లపల్లి నరసింహారెడ్డి, గుండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాసారపు శ్రీనివాస్, ఉల్పాల గోపాల్ రెడ్డి, కొలుకులపల్లి వెంకటయ్య, గునమోని కొండల్,ఎర్ర వెంకటయ్య,తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## టియూఎఫ్ ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతి

**మల్హార్ జూన్ 21( నినాదం న్యూస్):** మల్హర్ మండల కేంద్రంలో తాడిచర్ల లో శనివారం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం (టియూఎఫ్) ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ కృషి చేసి రాష్ట్ర ఆకాంక్షను రగిలించారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన మహనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లి జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, నాయకులు కోండ్ర సారయ్య, మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, తొకల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# తుడుందెబ్బ మండల అధ్యక్షుడిగా సున్నం శ్రీనివాసరావు

**దమ్మపేట, జూన్ 21(నినాదం న్యూస్):** ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షుడిగా సున్నం శ్రీనివాసరావు నియమించబడ్డారు. శనివారం మండల కేంద్రంలోని వాసవి భవన్ లో ఆదివాసి హక్కులు చట్టాలు అమలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు హాజరైనారు. అనంతరం ఆయన సమక్షంలో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సున్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు చట్టాలు అంతరించిపోతున్న తరుణంలో చట్టాలను, హక్కులను కాపాడవలసిన బాధ్యత ఆదివాసులకు ఉందని తెలియజేశారు. ప్రభుత్వ సంబంధిత రెవెన్యూ భూములకు, పోడు భూములకు పట్టాలు ఇవ్వని పక్షాన వాటిని సర్వే చేసి భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రెవెన్యూ ప్రాంతంలో ఉన్నటువంటి రెవెన్యూ భూములను ఆదివాసులకు పంపిణీ చేయాలని కోరారు. దమ్మపేట మండలంలో ఆదివాసులు కాసేపు కూర్చొని మాట్లాడి కనీస సేద తీర్చుటకు ఒక కమ్యూనిటీ హాల్ స్థలం సేకరణ చేయాలని స్థానిక మండల తహసిల్దార్ కోరారు. ఆదివాసి ఉద్యోగులకు సంబంధించి జీవో నెంబర్ 3 కొట్టి వేయడంతో ఆదివాసులకు ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు, మండల ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.





## నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్

**ఖమ్మం,జూన్ 21(నినాదం న్యూస్):** నూతన దంపతులకు మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఖమ్మం 14వ డివిజన్ కొత్తగూడెం బీఆర్ఎస్ నాయకుడు సుల్తాన్ కుమారుడు మాబు–జరీన వివాహానికి హాజరై షాదీ ముబారక్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. వారి వెంటమాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,కార్పొరేటర్ వలరాజు,చిలకల వెంకటనర్సయ్య, సింహాద్రి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ స్పీకర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు కృష్ణ

**డోర్నకల్/మరిపెడ జూన్ 21(నినాదం న్యూస్):** మరిపెడ మండలంలోని అబ్బాయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు కురియాముల కృష్ణ శనివారం డోర్నకల్ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ డా. జాటోతు రామచంద్ర నాయక్ ను హైదరబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రభుత్వము అమలు చేస్తున్న ఇందిరమ్మ డబుల్ బేడ్ రూమ్ ఇండ్ల పథకం పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# ఘనంగా కేయం ప్రతాప్ జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూన్ 21 (నినాదం న్యూస్)** రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం. ప్రతాప్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని నందానగర్, అయోధ్య నగర్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా, సిపిఆర్ కాలనీ తదితర ప్రాంతాలలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు,ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు కార్మిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కెఎం ప్రతాప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సామాన్య కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత కె.యం. ప్రతాప్ కే దక్కుతుందన్నారు. కే యం ప్రతాప్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని, ప్రజలకు మరిన్ని సహాయ



సహకారాలను అందించాలని భగవంతుని వేడుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లాభక్ష, ముహమ్మద్ సిరాజ్, షేక్ బాబు మియా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, మహమ్మద్ పాషా, గరిగే రమేష్ ముదిరాజ్, నక్క ప్రకాష్, బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, గూడ ఐలయ్య గౌడ్, మహమ్మద్ రషీద్,మాద రమేష్,బిజిలి శంకర్, తెలంగాణ గౌస్ భాయ్,బాలరాజ్ చారి, పురుషోత్తం చారి,అచ్చిబాబు, శరభయ్య, రామ్ పాల్, సంజీవ్, సురేష్, బుచ్చిరెడ్డి,వెంకటరమణా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,బూడిద రఘురాములు గౌడ్, మల్లం శ్రీనివాస్ గౌడ్, బీచుపల్లి రాజు, ఓం ప్రకాష్, మహమ్మద్ షాకీర్,మొయిన్,దాస్,ఉల్పి వెంకటేష్,జిట్టా రామేశ్వర్ రెడ్డి సుధాకర్ గౌడ్, శాతూరు మహేష్,సామల రాఘవరెడ్డి, జిట్టా బలవంత రెడ్డి, ఊరడి మల్లికార్జున్, పోతురాజ్ మహేందర్ కుమార్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్,మాలగొని వెంకటేష్ గౌడ్, వహీద్, విజయ్ సింగ్, సలీం,ధనరాజ్, వడ్ల లక్ష్మణ్,పాస్టర్ స్మిత్ బాబు, విజయ్ కుమార్ జోషి రామాంజి తదితరులు పాల్గొన్నారు.